మాట్లాడుతున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రమేశ్

ఓవర్‌స్పీడ్ శత్రువులేని మరణం లాంటిది

విద్యానగర్, అక్టోబర్ 17: వాహనాలు ఓవర్ స్పీడ్‌గా వెళ్లడమంటే అది శత్రువు లేని మరణం లాంటిదని కరీంనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పర్శ రమేశ్ అన్నారు. వరల్ ట్రామా డే సందర్భంగా కరీంనగర్ మెడికవర్ దవాఖానలో అంబులెన్స్ డ్రైవర్లకు ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హెల్మెట్, సీటు బెల్టు పెట్టుకోవడం మరువొద్దన్నారు. మెడికవర్ వైద్యులు మాట్లాడుతూ ప్రమాదం జరిగిన వెంటనే ట్రీట్మెంట్ అందేలా చూడాలన్నారు. పేషెంట్‌ను తరలించే టప్పుడు మెడకు, నడుముకి సపోర్ట్ లేకుండా కదిలించవద్దన్నారు. ఆ సుపత్రి సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో న్యూరో సర్జన్ డాక్టర్ బోగ వెంకటేశ్, క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, యూరాలజిస్టు రవి శంకర్, గ్యాస్ట్రో సర్జన్ దిలీప్ రెడ్డి, ఎమర్జెన్సీ ఫిజీషియన్ సత్యనారాయణ, జనరల్ ఫిజీషియన్ నాగరాజు, సూపరింటెండెంట్ రవిమల్లారెడ్డి, కర్ణాకర్ పాల్గొన్నారు.

దివ్యాంగులపై చిన్నచూపు వద్దు

కలెక్టరేట్, అక్టోబర్ 17 : శారీరక, మానసిక వైకల్యంతో ఇబ్బందులు పడుతున్న వారిపై చిన్న చూపు చూడొద్దని దివ్యాంగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిలా అధ్యక్షుడు జే సంపత్‌కుమార్ అన్నారు. గురువారం నగరంలోని బోయవాడలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా సమావేశంలో పాల్గొని, మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన పెన్షన్ పెంపు హామీ సత్వరమే అమలు చేయాలని కోరారు. నెలకు రూ.6 వేలు అందజేసేలా ఉత్తర్వులు విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు పీ మనోహరాచార్యులు, రంగు రామానుజం, వైద్య హరికిషన్, శ్రీలక్ష్మి, మిడిదొడ్డి మల్లికాంబ, నాయకులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి తడిసిన ధాన్యం

అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం

గన్నేరువరం, అక్టోబర్ 17 : మండలకేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం గురు వారం కురిసిన అకాల వర్షానికి కొట్టుకుపోయింది. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవ డం, నిర్వాహకులు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంతో ధాన్యం తసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కొనుగోళ్లు ప్రారంభించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, ఆదుకోవాలని రైతులు కోరారు.

ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ సర్వేను పూర్తి చేయాలి

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 17: హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో గతంలో దరఖాస్తు చేసిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను అధికారులు పరిశీలిస్తున్నట్లు కమిషనర్ ఎస్ సమ్మయ్య తెలిపారు. మున్సిపల్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం వార్డు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారుడు దరఖాస్తుకు సంబంధించిన పలు సర్టిఫికెట్లను అధికారులకు అందజేయాలని కోరారు. ఎల్ఆర్ఎస్ రెగ్యులైజేషన్ దరఖాస్తుల ఫీల్డ్ సర్వేను త్వరగా పూర్తి చేయాలని వార్డు అధికారులను ఆదేశించారు. స్థలానికి సంబంధించిన సర్టిఫికెట్లను అధికారులకు అందజేయాలని కోరారు. కార్యాలయ మేనేజర్ భూపాల్ రెడ్డి, టీపీఎస్ అశ్వినీ గాంధీ, 30 వార్డుల వార్డు అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదికవి వాల్మీకి జయంతి

హుజూరాబాద్ : వాల్మీకి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైర్ పర్సన్ రాధిక

/చొప్పదండి/హుజూరాబాద్ టౌన్/ కలెక్టరేట్, అక్టోబర్17: కలెక్టరేట్ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు కలెక్టరేట్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్, శిక్షణ కలెక్టర్, అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి గొప్ప కవిగా, తత్వవేత్తగా రాణించాడని కొనియాడారు. అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్‌యాదవ్, ఆర్డీవో కే మహేశ్‌కుమార్, బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ ప్రకాశ్, డీఆర్డీవో శ్రీధర్, వాల్మీకి బోయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాల్లో వాల్మీకి మహర్షి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వార్డు సభ్యులు, కమిషనర్ సమ్మయ్య, కార్యాలయ మేనేజర్ భూపాల్ రెడ్డి, టీపీఎస్ ఎన్ అశ్వినీగాంధీ, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం కిషన్ రావు, కార్యాలయ సిబ్బంది, వార్డు అధికారులు, శానిటరీ జవాన్లు, మెప్మా సిబ్బంది, జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్నకోశి, కమిషనర్ మహమ్మద్ అయాజ్, మేనేజర్ జీ రాజిరెడ్డి, కౌన్సిలర్లు మల్లయ్య, బొంగొని వీరన్న, బచ్చు శివ శంకర్, ఎలగందుల స్వరూప శ్రీహరి, దేశిని రాధ సదానందం, పిట్టల శ్వేతా రమేశ్, మొలుగూరి దిలీప్ లతో పాటు మున్సిపల్ ఏఈ నరేశ్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, సిబ్బంది పలువురు పాల్గొన్నారు. చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమిషనర్ నాగరాజు వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించినారు. కార్యక్రమములో వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, కౌన్సిలర్లు కొత్తూరి మహేశ్, అధికారులు మేనేజర్ ప్రశాంత్ కుమార్, నాయకులు ఇప్పనపల్లి సాంబయ్య పాల్గొన్నారు.

'ఆరోగ్య మహిళ'పై అవగాహన కల్పించాలి

కలెక్టర్ పమేలా సత్పతి

విద్యానగర్, అక్టోబర్ 17 : ఆరోగ్య మహిళా కార్యక్రమంపై మహిళలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం రేకుర్తిలోని బస్తీ దవాఖానను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ల్యాబ్, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం డీఎంహెచ్‌వో సుజాతను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బస్తీ దవాఖానాలో అందిస్తున్న వైద్య సేవలు, రోగనిర్ధారణ పరీక్షలపై మహిళలకు వివరించాలన్నారు. కుక్క, పాము కాటు బాధితులు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ప్రజలకు వైద్యంపై అవగాహన కల్పించేలా బస్తీ దావఖానాలో టీవీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన వైద్యాధికారి మౌల్య, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఏఎన్ఎంలు ఉన్నారు.

జానపద కళలకు నిలయం తెలంగాణ

కమాన్ చౌరస్తా: మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

కమాన్ చౌరస్తా, అక్టోబర్ 17 : తెలంగాణ ప్రాంతం జానపద కళలకు, సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని, ఆ కళల వారసత్వాన్ని భవిష్యత్‌తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. స్థానిక ఫిలింభవన్‌లో గురువారం జిల్లా విద్యాశాఖ-సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన కళా ఉత్సవ్-2024కు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జానపద కళలన్నీ ఈ నేలను సుసంపన్నం చేశాయని, తెలంగాణ జాతి వారసత్వాన్ని తెలిపేలా ఉంటాయని ప్రశంసించారు. జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్ రావు మాట్లాడుతూ పిల్లల్లోని సృజనాత్మక నైపుణ్యాలను, కళలను వెలికితీయడానికి పాఠశాల విద్యాశాఖ తరపున ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, మొదట మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారిని జిల్లా స్థాయి ప్రదర్శనకు ఎంపిక చేశామని, జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన వారిని రాష్ట్రస్థాయికి పంపిస్తామని వెల్లడించారు. విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, న్యాయ నిర్ణయితలు గాజుల రవీందర్, నంది శ్రీనివాస్, చొప్పరి జయశ్రీ, కొత్తకొండ సత్యనారాయణ, కేబీ శర్మ, గంగాధర్, శ్రీధర్, ఖాజా మంజూర్ అలీ, మురళీకృష్ణ, రాధాకృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి విజేతల ఎంపిక

కళా ఉత్సవ్-2024లో జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలను రాష్ట్రస్థాయికి పంపించనున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి సీహెచ్‌వీఎస్ జనార్దన్ రావు తెలిపారు. గాత్ర సంగీతంలో కే అశ్విని, నృత్యంలో సీహెచ్ నక్షత్ర బృందం, థియేటర్ ఆర్ట్స్‌లో కే సహస్ర, దృశ్యకళలు జీ ధరణి, సంప్రదాయ కథలు చెప్పడంలో బీ హర్షశ్రీ, వాద్య సంగీతంలో ప్రవీణ్ నాయక్ జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో నిలిచారన్నారు.

విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్, అక్టోబర్ 17 : ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ వచ్చే నెల 24న హైదరాబాద్ జంఖాన మైదానంలో నిర్వహిస్తున్న మాల సింహగర్జన సభను విజయవతం చేయాలని ఎస్సీ వర్గీకరన వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ చెన్నయ్య, కో-చైర్మన్ కనుకరాజు పిలుపునిచ్చారు. వర్గీకరణ వ్యతిరేకిస్తూ ఈ నెల 14న చేపట్టిన బస్సుయాత్ర గురువారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ప్రెస్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి మాలకు అన్యాయం చేయాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. సుప్రీం కోర్టు తీర్పుపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని డిమాండ్ చేశారు. బస్సుయాత్ర ద్వారా మాలలను జరుగున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. సభకు ఉమ్మడి జిల్లా నుంచి మాలలు తరలిరావాలని కోరారు.

డీఆర్వోగా వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ

కలెక్టరేట్, అక్టోబర్ 17 : జిల్లా రెవెన్యూ అధికారిగా బీ వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. హిందుస్థాన్ పెట్రోలియం కంపెనీ లిమిటెడ్‌లో ఉన్నత శ్రేణి అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న ఈయన ఇటీవల డీఆర్వోగా జిల్లాకు బదిలీ అయ్యారు. కాగా, గురువారం కలెక్టర్‌ను కలిసిన అనంతరం విధుల్లో చేరిన ఆయనకు, ఇప్పటివరకు ఇన్‌చార్జి డీఆర్వోగా కొనసాగిన పవన్‌కుమార్ బాధ్యతలు అప్పగించారు. కాగా, వెంకటేశ్వర్లును కలెక్టరేట్ ఏవో సుధాకర్, కలెక్టరేట్ రెవెన్యూ విభాగం సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

బకాయిలు విడుదల చేయాలని వినతి

కలెక్టరేట్, అక్టోబర్ 17 : ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, తెలంగాణ పోస్ట్‌మెట్రిక్ స్టూడెంట్స్, పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా శాఖ కోరింది. ఈ మేరకు ఆ సంఘం ప్రతినిధులు గురువారం అదనపు కలెక్టర్ ప్రపూల్ దేశాయ్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యారంగ అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తామని ఎన్నికల్లో ప్రకటించిన కాంగ్రెస్, విద్యార్థులకు రీయిం బర్స్‌మెంట్ విడుదల చేయకుండా తాత్సారం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్‌ను కలిసినవారిలో అసోసియేషన్ ప్రతినిధులు ప్రభాకర్‌రావు, మదన్‌మోహన్, రామ్‌కుమార్, రాములు, ఇంతియాజ్, రాజ్‌కుమార్, వెంకటస్వామి, ఉన్నారు.

సాహిత్య శ్రీ అవార్డుకు ఎంపికైన ప్రభాకర్

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 17 : అఖిల భారతీయ భాషా సాహిత్య సమ్మేళన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ స్టేట్ చాప్టర్ 33వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో జిల్లా కేంద్రానికి చెందిన రచయిత, విశ్రాంత ఉపాధ్యాయుడు వైరాగ్యం ప్రభాకర్ సాహిత్య శ్రీ అవార్డు అందుకోనున్నారు. ఈ మేరకు జాతీయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీరేంద్రసింగ్, శృతి చతుర్వేది, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సత్యమూర్తి, తంగిరాల చక్రవర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్ర స్థాయికి విద్యార్థి ఎంపిక

మానకొండూర్ రూరల్, అక్టోబర్ 17 : కరీంనగర్ కళాభవన్‌లో గురువారం జిల్లా స్థాయి కళా ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఎంపికలో జిల్లా స్థాయి కళా ఉత్సవాల్లో చిత్రలేఖనంలో పోచంపల్లి మాడల్ స్కూల్ విద్యార్థి ధరణి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పద్మశ్రీ తెలిపారు.

రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

తెలంగాణచౌక్,అక్టోబర్ 17 : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్స్ విడుదల చేయాలని కోరుతూ డీఆర్డీవో కార్యాలయంలో డీఆర్వో పవన్ కుమార్‌కు బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేశ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనుకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు గురువారం వినతిపత్రం అందజేశారు. బీసీ నాయకులు ప్రశాంత్, తిరుపతి ఉన్నారు.

భూమి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కార్పొరేషన్, అక్టోబర్ 17: కరీంనగర్‌లోని సాయినగర్‌లో సర్వే నంబర్ 1479లోని ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సాయినగర్ కాలనీవాసులు గురువారం కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సాయినగర్ కాలనీ వాసులు అశోక్ కుమార్, బెనర్జీ, అభిషేక్, రవీందర్, నవ సచిన్ , రాజశేఖర్, దినేశ్, అరవింద్, జగదీశ్వర్ పాల్గొన్నారు.

మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలి

తెలంగాణచౌక్, అక్టోబర్ 17 : దేశంలోని మహిళలందరికీ అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉందని భారత మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదాలక్ష్మి అన్నారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు.

గడ్డపాకలో ప్రభాకర్ రెడ్డి పాడె మోస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

పాడె మోసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

శంకరపట్నం, అక్టోబర్ 17 : మానకొండూర్ ఎమ్మెల్యే పర్సనల్ సెక్రటరీ పల్కల శ్రీనివాస్‌రెడ్డి తండ్రి పల్కల ప్రభాకర్ రెడ్డి బుధవారం వ్యవసాయ పొలం పనులు చేస్తూ గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ-అనురాధ దంపతులు బుధవారం గద్దపాక గ్రా మంలో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని పాడెమోశారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, కాంగ్రెస్, తదితర పార్టీల నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు.

సమాచార హక్కు చట్టం సామాన్యులకు వజ్రాయుధం

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 17: సమాచార హక్కు చట్టం సామాన్యులకు వజ్రాయుధం లాంటిదని యునైటెడ్ ఫోరంఫర్ ఆర్టీఐ జిల్లా కన్వీనర్ గూడూరి స్వామిరెడ్డి పేర్కొన్నారు. హుజూరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సహ చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత మీడియా, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, యువతపై ఉందని తెలిపారు. కార్యక్రమంలో రాజేశం, తులసీ రమణమూర్తి, చైతన్యరెడ్డి, జనార్దన్ రెడ్డి, జనార్ధన్, లక్ష్మిరెడ్డి,సతీష్, చంద్రశేఖర్, సమ్మయ్య, స్వామి, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం, రాగిజావ కోసం నిధుల విడుదల

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 17 : జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి 5వ తరగతి వరకు మధ్యాహ్న భోజనం, రాగి జావ పంపిణీ కోసం నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు విడుదల చేసింది. దీనిలో భాగంగా, జిల్లా విద్యాశాఖ అధికారులు పీఎఫ్ఎంఎస్ ఖాతా నుంచి నిధులు మంజూరు చేయాలని సూచించింది. ఇందులో భాగంగా, కరీంనగర్ జిల్లాకు రూ.15,78,345 మంజూరు చేసింది. అలాగే, జగిత్యాలకు రూ. 24,24,911, పెద్దపల్లి జిల్లాకు రూ. 13,39,635, రాజన్న సిరిసిల్ల జిల్లాకు రూ. 22,294,435 మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

శంకరపట్నం, అక్టోబర్ 17 : హాస్టళ్లలో ఉండే విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రావణ్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని కేజీబీవీని పీహెచ్‌సీ వైద్య సిబ్బంది సందర్శించారు. ఈ సందర్భంగా కేజీబీవీ పరిసరాలను, తాగునీటిని, కిచెన్‌ను పరిశీలించారు. చేతుల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హోమియో వైద్యురాలు సంధ్య, సీహెచ్‌వో భాస్కర్, ఎంఎల్‌హెచ్‌పీ వైద్యులు శ్రావణి, మహేశ్వర్ ఉన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

చొప్పదండి,అక్టోబర్17: మండలంలోని చిట్యాలపల్లి గ్రామంలో అమరావాది జానమ్మ- కిషన్‌రావు, ఆనందమ్మ- శ్రీనివాసరావు జ్ఞాపకార్థం వారి కుమారులు రాజేశ్వరరావు, మురళీధర్‌రావు, ఆనందరావు, లయన్స్ క్లబ్ రామగుండం సభ్యులు రమపతిరావు సోదరులు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. శిబిరంలో 120 మందికి పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో ఉచిత కంటి వైద్యం శిబిరం నిర్వహించి ఆపరేషన్లు చేయిస్తున్న రాజేశ్వరరావు సోదరులను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న శేఖర్‌రావు

పైవేటు ఉద్యోగులకు సంరక్షణ చట్టం తేవాలి

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్17: ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు ప్రభుత్వం సంరక్షణ చట్టం తేవాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు కోరారు. గురువారం హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల, ప్రైవేటు డిగ్రీ కళాశాలలో ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుతల వారీగా మంజూరు చేస్తే ప్రైవేటు కళాశాలల యజమాన్యాలు ఉపాధ్యాయులు బాగుపడతాయని అన్నారు. పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు తులసీదాస్, వాసుదేవ రావు, మురళి, చందర్ , పాడి జైపాల్ రెడ్డి, వెంకటరమణ, డాక్టర్ స్వరూప రాణి, విజేందర్‌రెడ్డి, రాజ్ కుమార్, పాల్గొన్నారు.

స్కిల్‌డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తా

సైదాపూర్, అక్టోబర్17: రానున్న రోజుల్లో ఉమ్మడి నాలుగు జిల్లాల వ్యాప్తంగా నిరుద్యోగులకోసం స్కిల్స్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్పోర్స్ నరేందర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంతో పాటు, పలు గ్రామాల్లోని ఉపాధ్యాయులను, పట్టభద్రులను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. ప్రతి పట్టబద్రుడు నవంబర్ 6లోపు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.

పాడిపశువులను కాపాడుకోవాలి

సైదాపూర్, అక్టోబర్17: పాడిపశువులను కాపాడుకోవాలని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి డాక్టర్ వేణుగోపాల్‌రావు అన్నారు. మండలంలోని దుద్దనపల్లిలో గాలికుంటువ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డైరిఫాంలను సందర్శించి, రైతులకు పలు సూచనలు చేశారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 17: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ ఆశోక్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మొగ్దుంపూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎక్సైజ్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాధక ద్రవ్యాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్, ఎక్సైజ్ సీఐ పాల్గొన్నారు. పిల్లలు మాదక ద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఔట్రీచ్ వర్కర్ రమేశ్, ఎక్సైజ్ కానిస్టేబుల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

తెలంగాణచౌక్, అక్టోబర్ 17 : జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతుల నుంచి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు. ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోడం, ప్రారంభించి అరకొర కేంద్రాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో రైతుల ఆందోళన చెందుతున్నారని తెలిపారు.

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడి పరామర్శ..

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న జీవీ రామకృష్ణారావు

మానకొండూర్ రూరల్ /కార్పొరేషన్, అక్టోబర్ 17 : నగరంలో బీఆర్ఎస్ నాయకుడు ఎడ్ల అశోక్ తండ్రి రంగస్వామి ఇటీవల మృతి చెందాడు. కాగా, గురువారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే మానకొండూర్ రూరల్ మండలంలోని గంగిపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బండ మల్లారెడ్డి, డాక్టర్ మల్క సతీశ్ తండ్రి నారాయణ ఇటీవల మృతి చెందగా, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి, నాయకులు బండ సంపత్ రెడ్డి, కల్వల స్వామి, ఇడుమాల సంపత్, సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, భూమ అనిల్, కనుకం ఓదెలు ఉన్నారు.

బ్రిడ్జి జేఏసీ ముఖ్య నాయకుల సమావేశం

గన్నేరువరం, అక్టోబర్ 17 : మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో గురువారం బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపత్ ఆధ్వర్యంలో అఖిలపక్షం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ గన్నేరువరం నుంచి కరీంనగర్‌కు బ్రిడ్జి ఏర్పాటు సాధన కోసం కార్యాచరణ రూపొందిదంచేందుకు గన్నేరువరం, ఇల్లంతకుంట,బెజ్జంకి మండలాల అఖిలపక్షం నాయకులతో సమావేశమైనట్లు తెలిపారు. బ్రిడ్జి సాధన కోసం రాబోవు రోజుల్లో అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాండ్ర శ్రీనివాస్ రావు, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్ సిపిఐ మండల అధ్యక్షుడు కాంతాల అంజి రెడ్డి, బామ్మడ్ల రవీందర్, నూకల చింటూ, లక్ష్మణ్,దొంగల జగన్, సంపత్, సతీష్, అంజయ్య,పర్శరాములు., చంద్రయ్య,పెద్ద మల్లయ్య పాల్గొన్నారు.

టీఆర్ఎస్వీ సమావేశానికి విద్యార్థి నాయకులు

తరలి వెళ్లిన టీఆర్ఎస్వీ నాయకులు

కార్పొరేషన్, అక్టోబర్ 17: హైదరాబాద్ నుంచి తెలంగాణ భవన్లో గురువారం నిర్వహించిన టీఆర్ఎస్ విద్యార్థి విభాగం సమావేశానికి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో టీఆర్ఎస్వీ నాయకులు విద్